RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:17 ISSUE:362 WEDNESDAY ,APRIL ,29,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :17 సంచిక :362 బుధవారం , ఏప్రిల్ 29, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

### ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. - మిగతా2లో

## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

### పిల్లలతో కలసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని



తెలంగాణ పత్రిక ప్రతినిధి

నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం - మిగతా2లో

## డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు - మిగతా2లో

## కూతురు అడిగే ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం

### చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, నేడు తన కూతురు కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన - మిగతా2లో

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు - మిగతా2లో

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను - మిగతా2లో


## దయ చేసి వ్యక్తి గతంగా చొరవ తీసుకోండి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ పనుల నిమిత్తం గతంలో పలుమార్లు లేఖలు రాసినా అధికారుల నుంచి క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. "దయచేసి ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆయా రైల్వే స్టేషన్ల అభివృద్ధి - మిగతా2లో

## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత




తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా - మిగతా2లో

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం పై - మిగతా2లో

## తెలంగాణ డిజిపిగా సివి ఆనంద్

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా - మిగతా2లో

# భిక్కనూరు పంచాయతీలో వింత పోకడ

**-ప్రభుత్వ సిబ్బందికి 'ప్రైవేటు' జీతాలు!**

భిక్కనూరు ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)


ఒకప్పుడు జిల్లాకే ఆదర్శంగా నిలిచిన భిక్కనూరు గ్రామపంచాయతీ ప్రతిష్ఠ ఇప్పుడు మసకబారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా, పారదర్శకతకు పాతర వేస్తూ సాగుతున్న ఒక వ్యవహారం ఇప్పుడు మండల కేంద్రంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వ వ్యవస్థలో భాగమైన పంచాయతీ కార్మికులకు ఒక ప్రైవేటు వ్యక్తి జీతాలు పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పలు వింతైన విషయాలు గత కొంతకాలంగా భిక్కనూరు గ్రామపంచాయతీలో చోటు చేసుకోవడం విస్మయానికి గురిచేస్తుంది. గుర్తుచప్పుడు కాకుండా కొన్ని వ్యవహారాలు పంచాయితీ ప్రతిష్టని పోగొట్టేలా వ్యవహరిస్తున్నాయి.

**ఏమిటా ఆంతర్యం?**

సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీ సిబ్బంది వేతనాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమకావాలి లేదా పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో జరగాలి. కానీ, భిక్కనూరులో మాత్రం ఒక ప్రైవేటు వ్యక్తి రంగ ప్రవేశం చేసి జీతాలు పంచడం వెనుక ఉన్న మర్మమేమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. అసలు ఆవ్యక్తికి పంచాయతీ నిధులతో ఏం సంబంధం? ప్రభుత్వ సొమ్మును పంచే అధికారం ఆయనకు ఎవరిచ్చారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి.

**తగ్గిన వేతనాలు.. కార్మికుల ఆవేదన..**

ఈ 'ప్రైవేటు' పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని కార్మికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. తమకు రావాల్సిన వేతనం కంటే తక్కువ మొత్తం అందుతోందని, అడిగేవారు లేక నోరు మెదపలేకపోతున్నామని ఒక కార్మికుడు వాపోయాడు ముందుకొచ్చి విషయాన్ని బాహాటంగా వివరిస్తే తన ఉద్యోగాన్ని ఎక్కడ తీసివేస్తారు అని భయపడుతూ చాటుగా వాపోయాడు. పన్నుల వసూళ్లలో వైఫల్యం చెందడం వల్లే ఈ దుస్థితి వచ్చిందా? లేక నిధులను పక్కదారి పట్టిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




**పాలకవర్గానికి తెలియదా? లేక తెలియనట్లు నటిస్తున్నారా?**

గ్రామంలో ఇంత పెద్ద తతంగం జరుగుతున్నా, పాలకవర్గంలోని ముఖ్య సభ్యులు తమకేమీ తెలియదని చెప్పడం విస్మయానికి గురిచేస్తోంది. పంచాయతీ పరిపాలనపై పట్టు కోల్పోయారా? లేక కొందరు కావాలనే అధికారులను, పాలకవర్గాన్ని పక్కన పెట్టి ఈసమాంతర వ్యవస్థను నడుపుతున్నారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వార్డు మెంబర్ మాట్లాడుతూ పాలకవర్గంలో ప్రశ్నించే వారిని పక్కన పెడుతున్నారని అందరి మధ్య సమన్వయం లోపించిందని వాపోయాడు.

**మసకబారుతున్న ప్రతిష్ట..**

కామారెడ్డి జిల్లాలోనే ఒకప్పుడు మోడల్ పంచాయతీగా పేరుగాంచిన భిక్కనూరు, ఇప్పుడు ఇలాంటి అపవాదులతో వార్తల్లో నిలవడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం గౌరవాన్ని బజారున పడేస్తున్న ఇలాంటి చర్యలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎలుకగూడెం సర్పంచ్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**-తెలంగాణ రజక వృతి దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

చౌదరిగూడెం మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ చాకలి బందయ్యపై జరిగిన దాడి ఘటనలో మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్టు చేసి, కేసును వేగంగా దర్యాప్తు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. శంషాబాద్‌లోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ బందయ్యను ఈ నెల 25న ఎలుకగూడెం గ్రామంలో ఈదమ్మ జాతర సందర్భంగా సర్పంచ్‌పై కొందరు వ్యక్తులు కత్తులు, కర్రలతో దాడి చేశారని అన్నారు. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే, మిగిలిన నిందితులను కూడా త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని సారయ్య డిమాండ్ చేశారు. కేసులో అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజల్లో భద్రతాభావం కల్పించేలా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని




రజక వృత్తిదారుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

# కార్మిక వ్యతిరేకి మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్ ల రద్దుకై సంఘటితంగా ఉద్యమించాలి

**-ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే ను) గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలి**

**-సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

కార్మిక వ్యతిరేకి మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయడానికి అసంఘటిత సంఘటిత కార్మికులందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని... ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి కార్మిక రంగం అంటే మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలని తొర్రూరు సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అన్ని రంగాల కార్మికుల సమావేశంలో జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర




ప్రభుత్వం కూడా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ సంక్షేమ బోర్డు ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమేమో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసే దిశగా 4 లేబర్ కోడ్ చట్టాలను అమలు చేసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రపంచ కార్మిక దినోత్సవం నాటి నుండి మేడే అమరవీరుల స్ఫూర్తితో నూతన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంతవరకు




విడతల వరీగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్ని రంగాల కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం మండల ఉపాధ్యక్షులు మారిపల్లి నాగన్న, కోశాధికారి ఈసంపల్లి యాకన్న, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల కార్యదర్శి మంగళపల్లి శోభన్, డ్రిల్లింగ్ మిషన్ యూనియన్ మండల అధ్యక్షులు సూర యాకన్న, కార్మికులు బావ్ సింగ్, తిమ్మిడి రవి, గాలిముట్టి చిన్నబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కోసమే కృత్రిమ కొరత సృష్టిస్తున్న ప్రభుత్వాలు: న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు

కొత్తగూడెం, ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక)

పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ఆవునూరి మధు ఆరోపించారు. న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ పిలుపు మేరకు మంగళవారం కొత్తగూడెంలో పెట్రోల్ బంకులను పరిశీలించిన అనంతరం పోస్ట్ ఆఫీస్ పెట్రోల్ బంక్ సెంటర్ మరియు బస్టాండ్ సెంటర్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ, దేశంలో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నప్పటికీ ధరల పెంపు కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీలతో కుమ్మక్కై కొరత పరిస్థితులను సృష్టిస్తోందని విమర్శించారు. ఈ కృత్రిమ కొరత కారణంగా నిత్యావసర సరుకుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎన్నికల అనంతరం వివిధ రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే అవకాశం ఉందని పేర్కొంటూ, ప్రజలు ఈ




పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు కూడా ప్రభావితమవుతున్నాయని అన్నారు. ఇక మరోవైపు అధికారులు కొరత లేదని చెబుతూనే వాస్తవానికి సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే పెట్రోల్, డీజిల్ సరఫరా బంకులకు అందించాలని, ఉద్దేశపూర్వకంగా బంకులు మూసివేసిన యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు ఎన్. సంజీవ్, మంకెన వెంకటేశ్వర్లు, మోత్కూరి మల్లికార్జునరావు, బి. వెంకటమ్మ, లిక్కి నరేష్, వెంకటేశ్వర్లు, ప్రణయ్, ధమరుకేష్, మంతేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 11 ఫోన్లు అందజేత



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక)

ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. మంగళవారం ఠాణాలో వారికి ఫోన్లు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్ పరిధిలో 509 ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

## బోరు బావి కి భూమి పూజ చేసి ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట /దుగ్గొండి/ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం,మద్రిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప దేవాలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కొరకు యాదవ కులస్తుల అభ్యర్థన మేరకు మంగళవారం రోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో బోరుబావి త్రవ్వే కార్యక్రమాన్ని ప్రారంబించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ ఈ కార్యక్రమంలో శివాజీనగర్ సర్పంచ్ సుకినె నాగరాజు, మల్లంపల్లి గ్రామ సర్పంచ్ బూర రాధిక చందూ గౌడ్,మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మండల నాయకులు పుచ్చకాయలు బుచ్చిరెడ్డి,ముత్యాల కుమారస్వామి, కొలుగూరి సుమంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట రాజుకుమార్, ఉప సర్పంచ్ బోయిని రంజిత్,యాదవ కుల సంఘం పెద్దమనిషి ఇట్టబోయిన స్వామి,కుల సంఘం అధ్యక్షులు గాజు శ్రీనివాస్,గ్రామ వార్డు సభ్యులు గాజు శివాజీ,డ్యాగం రాణి నర్సింగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల ఆరోగ్యం, విద్యపై అవగాహన సదస్సు

**-అమ్మాపురంలో 'అమ్మఒడి' కార్యక్రమం నిర్వహణ**



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో మంగళవారం కిశోర బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీడీపీవో ఆర్. కమలాదేవి పాల్గొని బాలికలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, విద్య అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలికలు ఆరోగ్యంగా ఎదగడానికి సమతుల ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, విద్యపై మరింత దృష్టి సారించడం అవసరమని సూచించారు. అలాగే బాల్య వివాహాల నివారణ, యుక్తవయసులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు బి. కవిత, పద్మ, సరస్వతి, వసంత, రజిత, ఆయాలు, తల్లులు, కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామంలో బాలికల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి ఆరోగ్య సూచనలు

భిక్కనూరు ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అమ్మ ఒడి కార్యక్రమాన్ని డాక్టర్ యమీమా నిర్వహించారు, గర్భిణీ స్త్రీలకు వివిధ రక్తా పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు ఐరన్ కోర్స్ ఇంజక్షన్లను, గర్భధారణ సమయంలో వచ్చే సమస్యలను వివరిస్తూ, ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని, పౌష్టికాహారంతో పాటు తగినంత విశ్రాంతి తప్పకుండా తీసుకోవాలని వివరించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు హెచ్ వి పి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది, ఇప్పటివరకు మండలంలో 125 బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది, మిగిలిన బాలికలు కూడా ఈ వ్యాక్సిన్ తీసుకోవడానికి ఎలాంటి సందేహాలు లేకుండా ముందుకు రావాలని తెలిపారు, ఈ క్రమంలో ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ హార్ట్ సర్జరీ బాధితునికి అండగా నిలిచిన ఉబుంటు టీం



పరకాల/గీసుకొండ/ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా, గీసుకొండ మండల కేంద్రానికి చెందిన షేక్ అంకూస్ పాషా (షరీఫ్) అనే నిరుపేద ఆటోడ్రైవర్, గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఎలాంటి ఆదాయం లేని కుటుంబం కావడంతో, అతని మందులకే కాకుండా కుటుంబ పోషణకు కూడా చాలా ఇబ్బందుల్లో ఉన్న దయనీయ పరిస్థితిని తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవా సంస్థ అయిన ఉబుంటు టీం” అతనికి అండగా నిలిచి, రూ8000/- ల ఆర్థిక సహాయం పంపించగా అట్టి నగదును గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగొని రాజు కుమార్, మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ చేతులమీదుగా బాధితునికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉబుంటు టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి,మండ నవీన్, స్థానిక నాయకులు దౌడు సునీల్, దౌడు రాజు, పొగాకు బిక్షపతి, రాగిరి రాజేందర్ ప్రముఖ సోషల్ మీడియా వారియర్ బానోత్ రేవంత్ రాథోడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ వీరగొని రాజు కుమార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న తమ గ్రామానికి చెందిన వ్యక్తికి ఆపన్నహస్తం అందజేసినందుకు ఉబుంటు టీం వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్య, వైద్యం, పేదరికం వంటి కొన్ని సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తున్న ఉబుంటు టీం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఏప్రిల్



జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టలోని కలెక్టర్ ఛాంబర్ లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

-57 సంస్థలతో 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్- 28 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, టాస్క్ మరియు డీ ఈ ఈ టీ సంయుక్తంగా మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 57 సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతున్నాయని తెలిపారు. టెలికాం & కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ & బీపీఓ , సేల్స్ & మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ మరియు డీ ఈ ఈ టీ ద్వారా ఇప్పటికే శిక్షణ పొందిన పలువురు యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్న విషయం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎస్ ఎస్ సీ , ఇంటర్, ఐటి ఐ డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, వీదీూ తదితర అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు, డీ ఈ ఈ టీ పోర్టల్‌లో నమోదు చేసుకుని అప్లై చేయాలని సూచించారు.జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# భక్తి సేవలో అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి





-మహోన్నత దాతృత్వం......
-హనుమాన్ స్వాములకు రెండు క్వింటాళ్ల బియ్యం
-అల్లం వారి విరాళాన్ని అందజేసిన జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్.......

పరకాల గీసుకొండ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

మచ్చాపూర్ గ్రామంలోని హనుమాన్ స్వాములు హార్య్ల తండా హనుమాన్ స్వాములకు బిక్షార్థం సహాయం అందించేందుకు , సేవా తపస్వి అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి మచ్చాపూర్ హార్య్ల తండా స్వాములకు ఒక్క క్వింటా చొప్పున మొత్తం రెండు క్వింటాల బియ్యాన్ని పంపించారు.ఈ బియ్యాన్ని జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్ చేతుల మీదుగా హనుమాన్ స్వాములకు ఘనంగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం భక్తి, దాతృత్వం మన సంస్కృతి విలువలను ప్రతిబింబిస్తూ ఎంతో అర్థవంతంగా, ఆదర్శప్రాయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో హార్య్ల తండా టీం ఎ.బి.ఆర్ సభ్యులు బోడ హరి నాయక్ , పొగకు బిక్షపతి , దౌడు రాజు , రాగెరి రాజేందర్ , ఏరుకొండ వాసుదేవుడు , గండు రాజు , వార్డు మెంబర్ బొల్లి భాస్కర్ , నమిండ్ల రవి , కోలా బుచ్చి బాబు , మర్రి కుమారస్వామి , పాకాల సునీల్ హనుమాన్ స్వాములు తదితర ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తులు అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సేవా భావాన్ని హృదయపూర్వకంగా ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి





-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
-రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు.
-ప్రతి గింజ కొనుగోలు చేస్తాం.
-కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు, కూరమపల్లి, అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్, గౌరెడ్డిపేట, ముత్తారం, హన్మంతునిపేట, చీకురాయి గ్రామాల్లో మంగళవారం రోజున సింగిల్ విండో & హెచ్ ఏ సీ ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను ప్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు అనంతరం పెద్దపల్లి మండలం,రంగాపూర్ గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు కూడా సంపూర్ణ మైన నమ్మకం విశ్వాసం తనపై ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క రైతు కూడా తనను రైతుబిడ్డగా చూడటం సంతోషంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం పూర్తిగా చూరగొనడం తన అదృష్టమన్నారు. అయితే రైతు సమస్యలను పరిష్కరించడంలో తన కష్టాన్ని కూడా గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే, రైతు భరోసా విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. విడతల వారిగా రైతు భరోసా ను ప్రభుత్వం విడుదల చేస్తోందని చెప్పారు. అలాగే సెంటర్లలో కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో గతంలో పోలిస్తే బిఆర్ఎస్ హయాంలో రోజుల తరబడి డబ్బుల కోసం రైతులు పడిగాపులు కాశారని అన్నారు. రైతులు తరచూ వరి పంట కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటింటికి ఇసుకను సులభతరం చేసిన ఘనత కూడా తమదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహోరాత్రులు కష్టపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, సింగల్ విండో అధికారులు నూగిల్ల మల్లయ్య, కూర మల్ల రెడ్డి,అరె సంతోష్,కట్కూరి సుధాకర్ రెడ్డి, బండారు రామూర్తి, గుజ్జుల కుమార్, గంట రమేష్,, సందవేనా రాజేందర్, అర్కూటీ సంతోష్, ప్రమేష్, విజయ్,ఆయా గ్రామలా సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు, నాయకులు విజయ్, కుమార్, రాయాలింగు, అంజయ్య సంతోష్, అభిలాష్, కుమార్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ధ్వజారోహణ మహోత్సవం

- శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఆరంభ ఘట్టం ఘనంగా నిర్వహణ


ఆత్మకూరు, ఏప్రిల్ 28:( తెలంగాణ పత్రిక):





ఆత్మకూరు మండల కేంద్రంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల ప్రారంభానికి సంకేతమైన ధ్వజారోహణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ఆరుట్ల మాధమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు డింగరి శ్రీరామా చార్యులు , కప్పి స్వామి, ఆదిశేష స్వామి వేదమంత్రోచ్ఛారణల మధ్య ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి.ఉదయం వేళ పుణ్యవచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం యాగశాల ప్రవేశం, అంకురారోపణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక మంత్రోచ్ఛారణల మధ్య గరుడ ముద్దతో ధ్వజారోహణం నిర్వహించగా, ఆలయ ప్రాంగణం “గోవిందా గోవిందా” నినాదాలతో మార్మోగింది. సాయంత్రం వేళ భేరీ పూజ, దేవత ఆహ్వానం, హోమం, బలిహరణం వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ప్రతి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించబడగా, పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు పుష్పాలతో అలంకరించబడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనున్నదని అర్చకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి భజన మండలి టింగిలికారి సత్యనారాయణ, వికాస తరంగిణి అధ్యక్షులు పోలు రాజేష్ కుమార్, నాగ బండి శివప్రసాద్, పాపని రవీందర్, మునుకుంట్ల సతీష్, పరికరాల వాసు, అల్వాల రవి, రేవూరి దేవేందర్ రెడ్డి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


**-ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం హక్కు**
**-చిన్న పిల్లల హక్కుల భంగన సమస్య వస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి**
**-విద్యా నాణ్యత పెంపుతో పాటు పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి**
**-సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల సంరక్షణ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్-28 ( తెలంగాణ పత్రిక )

బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్, అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య, బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం, సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం (ఓ ఆర్ ఎఫ్ ), పఠన అవగాహన (ఆర్ సీ ) వంటి సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని, అవసరమైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి




**-అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి.........**
**-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి...........**
**-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి........**
**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల /గీసుకొండ/ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

గీసుగోండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుగోండమండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం యందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. గ్రామాలలో ప్రధానంగా మంచినీరు, విద్యుత్, డ్రైనేజ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సంక్షేమ పథకాలలో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ అధికారులు ప్రజలు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలి. గ్రామాలలోని ఓహెచ్ ఎస్సార్ వాటర్ ట్యాంకులలో మిషన్ భగీరథ, రా వాటర్ కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో నీటి వృధా అని అరికట్టాలని, నీటిని సక్రమంగా వాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అలాగే గుడుంబా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి డ్రగ్ సంబంధించిన ఏవైనా అసంఘీక కార్యక్రమాలు జరిగినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.గ్రామల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి అన్నారు. రేషన్ షాపులలో బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒకరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

# నాయీ బ్రాహ్మణులు అత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలి

**-క్షౌరవృత్తి లోకి కార్పోరేట్ షాపులు అడ్డుకోవాలి,**
**-ఆలయాలు, జాతరలలో ఉద్యోగాలు, తలనీలాల ఆధాయంలో. వాటాల సాధనకోసం పోరాటాలకు సిద్ధం కావాలి,**
**-కడియాల సత్యనారాయణ**

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర సంఘాలన్నీ ఒకే సంఘం ఏర్పడే సమయం ఆసన్నమైంది ఆదిపత్యాలకోసం సంఘాలను విభజించడానికి ఇది రాజకీయ పార్టీ కాదు అనేవిషయం అర్థం చేసుకోవాలని సూచించారు, హక్కులు, ఆత్మగౌరవ భవణాలు సాధించుకోక పోవడానికి కారణం కూడా అనేక సంఘాలుగా ఉండడమే కదా. అన్ని సంఘాల రాష్ట్ర భాధ్యులు ఒక సంఘంగా ఉండటానికి సిద్ధం కావాలని. నా కోరిక , బీసీలకు 42% అని ప్రభుత్వాలు చెబుతున్నాయి అందులో మన నాయి బ్రాహ్మణ వాటా ఎంత అనేక హక్కులు సాదించుకునే దిశగా పోరాటాలకు సిద్ధంకావాలని నా సూచన. కరీంనగర్ లో మన వృత్తిదారుడు రాములు పై యస్ ఐ చేసిన ధాడిని ఎధుర్కోవడం వలన యస్ ఐ, సస్పెండ్ అవడం జరిగినది కదా మన బలం మన ఐక్యత పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్ళు తప్ప ఏదైనా మన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటే మనమందరం ఐక్యంగా కలిసికట్టుగా సమిష్టిగా ఉండి పోరాటం చేసే తప్ప మన సమస్యలు పరిష్కారం కావు అందరూ. పెద్దమనిస్తూ ఆలోచన చేసి భవిష్యత్తులో రాష్ట్రంలో గాని జిల్లాలో గాని ఒకే సంఘం ఉండాలని నా యొక్క ఆలోచన నా ఆలోచనలను అనుగుణంగానే రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ మేధావులు రాష్ట్ర నాయకత్వంలో ఉన్న నాయకులు జిల్లా నాయకత్వం ఉన్న జిల్లా నాయకులు అందరూ ఆలోచన చేసి భవిష్యత్తులో మన సమస్యలపై సుదీర్ఘంగా అలుపు ఎరగని పోరాటాలు చేత్తినే తప్ప మన సమస్యలు ప్రభుత్వాలు పట్టించుకోవు దయచేసి మీ అందరకు పేరుపేరునా ధన్యవాదాలు నమస్కారాలు తెలియజేస్తూ భవిష్యత్తు లో అందరూ ఐక్యంగా ఉండి ఒకే కమిటీగా ఒకే మాటగా ఉండి ప్రభుత్వంపై మన సమస్యల గురించి ఒత్తిడి తెస్తేనే సమస్యలు పరిష్కారమైతేనని అనుకుంటున్నాను దయచేసి అర్థం చేసుకోండి మనవి చేస్తున్నాను అవసరం అనుకుంటే ఒకే సంఘం ఉండాలని కోరుకుంటే దానికి నేను సిద్ధంగానే ఉన్నాను రాష్ట్రంలో గాని జిల్లాలో గాని మెజార్టీ సభ్యులు ఎవరిని అధ్యక్షుడు పదవి ఉండాలని నిర్ణయిస్తే వాళ్లే అధ్యక్షుడు



అవుతారు. ఈ విషయాన్ని ఆలోచించేస్తారని అనుకుంటున్నాను కొంతమంది కొన్ని సంఘాలు వాట్సాప్ మెసేజ్ కోసం తప్ప వారు ఫీల్డ్ వర్క్ లో ఉండరు పదవులు చెప్పుకొని పగ్గాలు గడపడం తప్ప ఏమీ ఉండదు. అర్థం చేసుకోగలరని మనవి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ

# తహసిల్దార్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28.

పోతంగల్ మండల కేంద్రంలోని నూతన తహసిల్దార్ విష్ణును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తదునానంతరం ఆయనతో పార్టీ నాయకులు మాట్లాడుతూ.... పోతంగల్ కోడిచర్ల ఇసుక క్వారీలకు సకాలంలో అనుమతులను మంజూరు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. తహసిల్దార్ విష్ణు వారితో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పోతంగల్ కోడిచర్ల హంగర్గ క్వారీల నుండి ఇసుక వాహనం అనే పేరుతో మీ సేవ కేంద్రాలలో ఆన్లైన్ చేసుకొని ఇసుక పొందాలని తహసిల్దార్ విష్ణు నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు యాదుల్ కోడిచర్ల మేత్రి



నాగేష్ మాజీ ఉప సర్పంచ్ గంగారం పోతంగల్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు

**-ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలీ**
**-ఆర్డీవో రమాదేవి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఏప్రిల్



జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తో పరిశీలించడం జరిగినది. అదే సమయంలో 12000 లీ. ఆయిల్ ట్యాంకర్ (8000-పెట్రోల్,4000-డీజిల్) రావడం జరిగినది. ప్రస్తుత పెట్రోల్ నిల్వ 29,232 లీ ఉన్నాయన్నారు. ప్రస్తుత డీజిల్ నిల్వ 26,667 లీ. నిల్వ ఉన్నాయని,ప్రస్తుతం సరిపడా పెట్రోల్ మరియు డీజిల్ లభ్యత కలదు. కావున ఇట్టి విషయాన్ని వినియోగదారులు గమనించి కలత చెందే అవసరం లేదని కోరడం జరిగినది.అనంతరం మెదక్ మండలం రాజ్ పల్లి లోని PACS ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగినది. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది. కాగా ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

# మల్లూరులో వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



మంగపేట:ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక)

మల్లూరులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవ సంబరాలు మిన్నంటాయి. ఏప్రిల్ 27న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా, మంగళవారం రెండో రోజు కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థాన అర్చకులు అమరవాది మురళీకృష్ణామాచార్యుల బృందం ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి జరిగిన ఈ విశేష పూజను భక్తులు కనులార వీక్షించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు గరుడపట లేపనం, గరుడాదివాసం కార్యక్రమాలను వేద పండితులు అత్యంత నిష్ఠతో పూర్తి చేశారు.ఈ ఉత్సవాలను పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ పరిశీలకులు, కురవి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ హాజరయ్యారు. వారితో పాటు స్థానిక దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఎటూరునాగరం సి.ఐ, మంగపేట ఎస్.ఐ మరియు మల్లూరు గ్రామ పెద్దలు సురేష్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జూన్ 6వ తేదీ వరకు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# బిఆర్ఎస్‌పై విమర్శలు చేసే నైతిక అర్హత సీఎంకు లేదు

**-కంచర్ల రవి గౌడ్ ఫైర్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీపై ముఖ్యమంత్రి చేసిన విమర్శలు రాజకీయ దివాళా తనానికి నిదర్శనమని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు టిఆర్ఎస్‌పై అబద్ధ ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన టిఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు ముఖ్యమంత్రికి లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల కోసం పుట్టిన పార్టీని కించపరచడం ద్వారా ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానిస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అందుకే దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్‌పై దాడులు చేస్తోందని విమర్శించారు. ఇటువంటి రాజకీయాలకు ప్రజలు సరైన సమయంలో గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించిన ఆయన, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె అప్రోచ్ ఆరేల్లి వినయ్ కుమార్ శ్రీనివాస్ సాయి శ్రీకర్ వినయ్ నరేష్ రాము వినయ్ యశ్వంత్ దామోదర్ అనిల్ భాను రాము తదితరులు పాల్గొన్నారు.

## 17వ అయ్యప్ప జన్మ నక్షత్రం ఉత్తరాషాఢ పడిపూజ పుష్పాభిషేక మహోత్సవం



నర్సంపేట ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

పుల్లూరు వేణు పూర్ణిమ పుల్లూరి వాసవి స్థానిక నర్సంపేట పట్టణం యందు ఈరోజు 28 ఏప్రిల్ 2026 మంగళవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆదేశాల మేరకు అయ్యప్ప జన్మదినం ఉత్తరాషాఢ నక్షత్రంలో జన్మించిన సందర్భంలో ప్రతి మాసం ఉత్తరాషాఢ నక్షత్ర పడిపూజ పుష్పాభిషేక మహోత్సవం ఏర్పాటులో పూర్తి బాధ్యతలుగా పుల్లూరి వేణు పూర్ణిమ లు కుటుంబ సమేతంగా పాల్గొనగా వైభవంగా అభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ పుల్లూరి వాసవి విద్యలో ఉన్నత స్థాయిలో అంచలంచలుగా ఎదుగుతూ కోయంబత్తూరు లో ఇంటర్నేషనల్ బిజినెస్ మిషనరీగా ఉద్యోగరీత్యా తొలిసారి వేతనం అయ్యప్ప స్వామి సేవకై అభిషేకంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిత్య అర్చకులు దేవిశ్ మిశ్రా బృందం అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహంతో పదినెట్టాంబడి అలంకరించిన గురుస్వాములు తో పూజలో అభిషేకాలు చేయగా స్వామివారికి నైవేద్యం శిరస్సుపై ధరించి ముత్యాలతో భజన మండలి గానాలతో భక్తి గీత పరవశంలో ఆరగించగా భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. నెక్కొండ మండలం చంద్రుగొండ నివాసితులు భూక్య రవికుమార్ అరుణ దంతాలపల్లి యందు పోలీసు ఎస్సైగా విధులు నిర్వహిస్తు వివాహ దినోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం దర్శించగా అభిషేకంలో పాల్గొనగా ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారుపుల్లూరు వేణు పూర్ణిమ వాసవి హర్షిని పునీత్ లక్ష్మీనారాయణ ధనలక్ష్మి ప్రవీణ్ కుమార్ రజిత శౌర్య సాయి విజయ్ అధ్యక్షులు సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ బండారుపల్లి చెంచారావు శ్రీరాం ఈశ్వరయ్య కిరణ్ ఇరుకుల్లా వీర లింగం దొడ్డ వేణు మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్ మిడిదొడ్డి బాబురావు గందె సంజీవరావు రమేష్ బాదం విజయ్ అనిల్ కళ్యాణ రాముడు భజన గాన బృందం ఆలయ మేనేజర్ దేశి రాము ఆంజనేయస్వామి మాలదల స్వాములు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రైయినీ ఐఏఎస్‌గా విధుల్లో చేరిన పోతరాజు హరిప్రసాద్

-యువకుడి విజయంపై గ్రామంలో ఆనందం

ఆత్మకూరు: ఏప్రిల్ 28, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన పోతరాజు హరిప్రసాద్ ట్రైయినీ ఐఏఎస్ అధికారిగా కరీంనగర్ కలెక్టరేట్‌లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.గత సంవత్సరం యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఐఏఎస్‌కు ఎంపికైన హరిప్రసాద్, ప్రస్తుతం శిక్షణలో భాగంగా జిల్లా స్థాయిలో పరిపాలనా అనుభవాన్ని పొందుతున్నారు. ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల నిర్వహణ వంటి విభాగాల్లో ప్రాయోగిక అవగాహన పెంపొందించుకోనున్నారు.ట్రైయినీ కలెక్టర్‌గా ఆయన వివిధ శాఖల పనితీరును పరిశీలిస్తూ, పరిపాలనలోని కీలక అంశాలను నేర్చుకునే అవకాశం పొందుతున్నారు. ఈ శిక్షణ ద్వారా భవిష్యత్తులో సమర్థవంతమైన పరిపాలకుడిగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. నీరుకుళ్ల గ్రామానికి చెందిన హరిప్రసాద్ సాధించిన ఈ విజయం గ్రామ ప్రజల్లో గర్వకారణంగా మారింది. స్థానికులు, బంధువులు, స్నేహితులు ఆయనను అభినందిస్తూ, మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

కొత్తగూడ ఏప్రిల్ 28. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ని గుండంపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను గుండంపల్లి సర్పంచ్ కొమ్మక్క రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, (క్లస్టర్ ఇంచార్జి) బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ మంచి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఓ వెంకన్న, నాగరాజు, నారాయణ, సోమయ్య, నాగయ్య, వెంకన్న, హరీష్, మమత, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

-నాణ్యమైన విత్తనాలను వేసుకుంటే పురుగు తెగుళ్లు తక్కువ ఆశిస్తాయి
-పంట మార్పిడి లాభసాటి రకాల సాగు ముఖ్యం
-ఎలుకుర్తి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
-కె.వి.కె. కోఆర్డినేటర్ బి. దిలీప్ కుమార్

పరకాల/గీసుకొండ/ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక





గ్రామ సర్పంచ్ జే. దివ్య భారతి అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గీసుకొండ మండలం, ఏలుకుర్తి గ్రామంలోని రైతువేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా . బి. దిలీప్ కుమార్, కోఆర్డినేటర్, కెవికె, మల్యాల మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, పురుగు మందుల వాడకంలో జాగ్రత్తల గురించి వివరించారు,యూనివర్సిటీలో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను వేసుకుంటే పురుగు తెగుళ్ళు తక్కువగా ఆశిస్తాయని అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న యూనివర్సిటీ వరి రకాల గురించి తెలియజేశారు.డా. ఎం. మధు, శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతు సోదరులకు ఐదు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చునని, పంట మార్పిడి పాటించడం ద్వారా స్థిర ఆదాయం పొందవచ్చునని, మార్కెట్లో లాభసాటిగా ఉన్న వరి రకాలను పండించడం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, సేంద్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, జనుము, పిల్లి పెసరను వేసుకోవాలని తెలిపారు. వచ్చే వానాకాలం సిజన్లో రైతులు వివిధ పంటలలో సాగు చేసే యాజమాన్య పద్ధతులు, వరి పంటలలో నేరుగా విత్తనాలు వెదజల్లి అధిక దిగుబడులు పొందేవిదంగా సలహాలు, సూచనలు చేయడం జరిగింది.తర్వాత మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చు తగ్గించుకుని వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి అన్నింటిలో ముందంజలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్మిత, గ్రామ సర్పంచ్ జె. దివ్యభారతి, అగ్రికల్చర్ కాలేజీ స్టూడెంట్స్ అనంతలక్ష్మి కావ్య 50 మంది గ్రామ రైతులు పాల్గొన్నారు .

# చీకటిలో జండాగల్లి వెలగని హైమస్ట్ లైట్లు

-పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు!

భిక్కనూరు ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)





మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అయిన జండాగల్లి ప్రస్తుతం చీకటి కోరల్లో చిక్కుకుంది.ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి,ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హైమాస్ట్ (ఐమాక్స్) లైట్లు గతవారం రోజులుగా వెలగకపోవడంతో స్థానికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఖర్చు వేలు.. ఫలితం సున్నా!**

గతంలో ప్రజల రక్షణ కోసం, రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ భారీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసింది.అయితే, నిర్వహణ లోపమో లేక సాంకేతిక సమస్యల వల్లనో కానీ,గత వారం రోజులుగా ఈలైట్లు మూలకు పడ్డాయి. సంధ్యా సమయం నుంచే ఈప్రాంతం చీకటిమయంగా మారుతుండటంతో మహిళలు, వృద్ధులు అడుగు బయట పెట్టాలంటేనే జంకుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

లైట్లు వెలగడం లేదని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడంపై జండాగల్లి నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్థులు భయపడుతున్నారు. ప్రధానగల్లి కావడంతో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. వెలుతురు లేకపోవడం వల్ల చిన్నపాటి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు."వారం రోజులుగా చీకట్లోనే గడుపుతున్నాం. అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి,తక్షణమే స్పందించి హైమాస్ట్ లైట్లకు రిపేరు చేయించాలి" అని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

## డిప్యూటీ సీఎం పిఆర్ఓ మధుసూదన్ మృతికి పలువురు నాయకుల సంతాపం





-మృతుడు మధుసూదన్ కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 5లక్షల రూపాయలు సహాయం అందజేత మంత్రి కోమటిరెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక):-

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధుసూదన్ నిన్న రాత్రి హైదరాబాదులో గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం పట్ల రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పార్థికదేహానికి మంగళవారం మిర్యాలగూడలో శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, రోడ్డు రవాణా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత లు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఇన్చార్జీలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ -- ధరల పెంపు భయంతో వాహనదారుల పరుగులు

-వదంతులతో పానిక్ బాయింగ్... గంటల తరబడి క్యూల్లో ప్రజలు
-సరఫరా సాధారణమేనని అధికారులు భరోసా
-ధరలు పెరుగుతాయన్న ప్రచారంతో బంకుల వద్ద భారీ క్యూలు
-అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేస్తున్న వాహనదారులు
-కొన్నిచోట్ల తాత్కాలికంగా స్టాక్ కొరత
-ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
-వదంతులను నమ్మవద్దని అధికారుల విజ్ఞప్తి

కొత్తగూడెం, ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం పట్టణంలో పెట్రోల్ బంకుల వద్ద అసాధారణ రద్దీ నెలకొంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయన్న వదంతులు సోషల్ మీడియాలో వ్యాపించడంతో వాహనదారులు ఒక్కసారిగా బంకులకు తరలివచ్చారు. దీంతో ఉదయం నుంచే బంకుల వద్ద బైకులు, కార్లు, ఆటోలు పొడవైన క్యూలుగా నిలబడి గంటల తరబడి వేచి చూసే పరిస్థితి ఏర్పడింది. పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండకపోవచ్చన్న భయంతో ప్రజలు అవసరానికి మించిన ఇంధనం కొనుగోలు చేయడం గమనార్హం. ఈ కారణంగా కొన్నిచోట్ల తాత్కాలికంగా ఇంధన నిల్వలు తగ్గిపోవడం, బంకులు ఖాళీ కావడం వంటి పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. ఈ రద్దీ కారణంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తాయి. ముఖ్యంగా బంకుల పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీ పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే అధికారుల ప్రకారం రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు వదంతులను నమ్మకుండా, అవసరమైనంత మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న పరిస్థితి నిజమైన కొరత కాదని, భయంతో ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేయడం వల్ల తాత్కాలికంగా ఏర్పడిన సమస్యేనని నిపుణులు పేర్కొంటున్నారు. పరిస్థితి త్వరలోనే సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ప్రజా పాలనలో కిషోర బాలికల అవగాహన సదస్సు





-ముఖ్య అతిథిగా ఎంపీడీవో వంశీధర్ సర్పంచ్ నరేష్

మాడ్గులపల్లి//నల్గొండ//ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక):-

ప్రజా పాలనలో భాగంగా కిషోర్ బాలికల అవగాహన సదస్సు అన్ని మండలాలు గ్రామాలలో సెర్ప్ ఐసీడిఎస్ సమ భావన సంఘాలు స్త్రీ శిశు సంక్షేమ డిపార్ట్మెంటు కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో వంశీదర్ సర్పంచ్ ఆరూరి నరేష్ హాజరైనారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ 14నుంచి 18సంవత్సరాల పిల్లల వయసు అత్యంత కీలకమైనది అని ఈ వయసులో శారీరక మానసిక మార్పులు జరుగుతాయి కాబట్టి పిల్లల కు మొబైల్ ఫోన్ ఇవ్వడం ఎక్కువగా ఫోన్ తోటే రకరకాల యాప్ లు చూడడం వల్ల చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉందని, రకరకాల అవి చూడడం వల్ల వారు ఎన్నో నేరాలకు అఘాయిత్యాలకు చెడు అలవాట్లకు గురవుతున్నారు. వారి భవిష్యత్తు ప్రశ్నార్ధకం అవుతుంది కావున తల్లిదండ్రులు పిల్లలకు ఫోనుఇవ్వద్దని అలవాటు చేయవద్దని గ్రామపంచాయతీ బిల్డింగ్లో ఏర్పాటుచేసిన కిషోర్ బాలికల తల్లిదండ్రులకు మరియు ఉపాధి హామీ పనులు చేస్తున్న చెరువు కట్ట దగ్గర ఉన్న కిశోర బాలికల తల్లులందరు మెజార్టీగా ఉండడంతో అక్కడ కూడా తల్లిదండ్రులకు ఈవిలువైన సమాచారాన్ని సూచించడం జరిగింది. అదేవిధంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ ఎంపీడీవో జి .వంశీధర్ 14నుండి 18 సంవత్సరాల బాలికల కీలకమైన ఎదుగుదల దశ అని తల్లిదండ్రులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాళ్ళు ఏం చేస్తున్నారు అబ్జర్వ్ చేయాలి వాళ్లతో ప్రతిరోజు కొంత టైం కేటాయించాలి, మీరు ప్రేమగా చూసుకోకపోతే పిల్లలు బయట చెడు వ్యసనాల కలవాటు పడతారు. కావున తల్లిదండ్రులు ప్రేమ పూర్వకంగా మంచి చెడు విషయాలు చెప్పాలి అని బాల్యవివాహాలు చేయకూడదు అని వాటి నష్టాలు ఉంటాయని సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ లో మరి ఉపాధి హామీ చెరువు కట్ట దగ్గర ఉన్న ఎక్కువమంది తల్లులు ఉన్నారని వారికి అవగాహన కల్పించారు రబీఎస్ కే డాక్టర్ రవి చిన్నప్పటి నుండి పిల్లలకి సరైన పోషణ రక్షణ ఇవ్వాలి అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ జి లక్ష్మి, నాగమణి. సీసీ రమణి మాట్లాడుతూ పిల్లలకు 14 వయసు రాగానే పిల్లలతో ఫ్రెండ్ గా తన అభిప్రాయాలు చెప్పే విధంగా తల్లిదండ్రులు ఉండాలని బాల్యవివాహాల వల్ల నష్టాలు గురించి సూచించారు. ఈ కార్యక్రమానికి కిషోర్ బాలికలు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్స్ ఆశ, సంఘ బంధం వివో లు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సంగబందం అధ్యక్షురాలు. కార్యదర్శి ఎస్ కే కాసిం పాటిస్పేట్ చేసినారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ లోప్రజావాణి అపహాస్యం

-జిల్లా అధికారిపైనే ఫిర్యాదు.. వ్యవస్థలో మార్పు ఎప్పుడు?

భిక్కనూరు ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం కేవలం మొక్కుబడి వ్యవహారంగా మారుతుందా? సామాన్యుడి ఆర్తనాదం అధికారుల నిర్లక్ష్యపు గోడలకు తగిలి వెనక్కి వస్తుందా? అంటే అవుననే సమాధానం ఇస్తోంది భిక్కనూరు గ్రామానికి చెందిన గంగల రవీందర్ ముదిరాజ్ ఉదంతం. ఒక పన్ను వసూలు విషయంలో ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి పైనే జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**'ఎనిమిది సార్లు మొరపెట్టుకున్నా వెలగని 'ప్రజా' వాణి!**

ఒక సామాన్య పౌరుడు తన సమస్య కోసం ఒకటికి రెండుసార్లు కాదు, ఏకంగా 8 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడంటే ఆ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కానీ, క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఆ ఫిర్యాదును బుట్టదాఖలు చేయడం పౌర సేవల పట్ల వారికి ఉన్న బాధ్యతారాహిత్యాన్ని వెల్లడిస్తోంది. చివరకు విసిగిపోయిన సదరు యువకుడు, పర్యవేక్షించాల్సిన జిల్లా స్థాయి అధికారి పైనే ఫిర్యాదు చేయాల్సి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక గడ్డు కాలం అని చెప్పవచ్చు.




**ప్రక్షాళన ఎక్కడ మొదలవ్వాలి?**

ఈ ఘటన కొన్ని తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది...జిల్లా స్థాయి అధికారులే ఫిర్యాదులను పట్టించుకోకపోతే, సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుంది? ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసినా స్పందించని యంత్రాంగంపై చర్యలు తీసుకునే నాధుడే లేడా? మార్పు ఎవరిలో?: వ్యవస్థలో మార్పు కేవలం ప్రజల అవేర్‌నెస్ ద్వారానే రాదు అది ఉన్నతాధికారుల చిత్తశుద్ధి ద్వారానే మొదలవ్వాలి.

**కలెక్టర్ చర్యల పైనే అందరి కళ్లు**

సాధారణంగా కింది స్థాయి సిబ్బందిపై ఫిర్యాదులు రావడం సహజం. కానీ, ఒక జిల్లా స్థాయి అధికారి మీదనే ఫిర్యాదు రావడం బహుశా ఇదే ప్రథమం కావచ్చు. ఇప్పుడు బంతి జిల్లా కలెక్టర్ కోర్టులో ఉంది."ప్రజావాణి కేవలం అర్జీల సేకరణకే పరిమితం కాకుండా, సమస్యల పరిష్కార వేదికగా మారాలి. ఫిర్యాదుదారుడికి న్యాయం జరగకపోతే ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుంది."ప్రజావాణి పట్ల ప్రజల్లో నమ్మకం కలగాలంటే, ఈ నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లా యంత్రాంగం ఈ ఫిర్యాదును ఎలా స్వీకరిస్తుంది? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? అనేది వేచి చూడాలి.

# పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారంపై అవగాహన కల్పించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. హైమవతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):





ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో వారంరోజులు పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం పైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమవతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని మిరుదొడ్డి మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, సైబర్ నేరాలు, కిషోర బాలికల గర్భధారణ సమస్యలపైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కిశోర వయసు అనేది మంచి, చెడు తెలియని వయస్సు అని... ఎవరు చెప్పింది నమ్మాలి, ఎలా సమాజంలో మెలగాలి, భద్రత సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే ప్రతి అంశం గూర్చి ఈ కార్యక్రమం ద్వారా క్లుప్తంగా అధికారులు వివరిస్తారని చెప్పారు. ఈ వయసులో చదువుకోవడం అనేదే మీ యొక్క విధిగా భావించాలని, మీ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలంటే చదువు అనేది ఒక నమ్మకత్వాన్ని ఇస్తుందని తెలిపారు. మహిళ సమాజం అనేది చాలా పరిమితంగా ఉంటుందని... కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బయట స్నేహాలు ఎక్కువగా ఉండకూడదని తెలిపారు. ప్రవేట్ విద్యాసంస్థలలో వెళ్ళి చదువు, ఆరోగ్యంలో ఇబ్బందులు పడిన వారు చాలా మంది ఉన్నారని... అందుకే ప్రభుత్వం అనేక విద్యా సంస్థల ద్వారా మంచి విద్యను అందిస్తుందన్నారు. ముందుగా చదువులో ఎక్కడ ఏ సబ్జెక్ట్ లో మనం వెనుకబడి ఉన్నామో మీకు మీరు తెలుసుకోవాలని... ముందు ఆ సబ్జెక్ట్ కి ఎక్కువ సమయం కేటాయించి చదివితే సబ్జెక్ట్ పైన గ్రిప్ వస్తుందని తెలిపారు. కెరీర్ గైడెన్స్ ప్రతి ఒక్కరికీ అవసరమని... చదువు మాత్రమే కాకుండా ఏ రంగంలోనైనా ఎంచుకున్న దాంట్లో ఉన్నతంగా ఎదగాలని అంత నిబద్ధతో పని చెయ్యాలని... ఎక్కడ కూడా నిరాశ పడకుండా వృద్ధిలోకి రావాలని సూచించారు. దేవుడు ఇచ్చిన ఈ జీవితంలో పది మందికి ఆదర్శంగా నిలిచేలా మన ఎదుగుదల ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓడిపోవడం అనేది విజయానికి గట్టి పునాది వంటిదనీ ఒక దారి మూసుకుపోయింది అంటే పది దారులు తెరుచుకుంటాయని సూచించారు. డిగ్రీలో ఫెయిల్ అయిన వాళ్ళు కూడా చాలా మంది గొప్ప గొప్ప స్థానంలోకి ఎదిగారన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం గురించి అందరూ తెలుసుకోవాలని... కష్టంలో పెరిగి, చదువుకొని శాస్త్రవేత్తగా ఎదిగి మిసైల్ కనిపెట్టి దేశ రాష్ట్రపతిగా అత్యున్నత పదవి నిర్వర్తించారని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని ప్రేమలు, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా చదువు ఒక్కటే మీకున్న పని అన్నారు. చదివే మిమ్మల్ని ఉన్నత స్థాయిలో తీసుకెళు ందని, సమయాన్ని వృథా చేయవద్దని మీ కుటుంబం సభ్యులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. ఆరోగ్యం, చదువు, భద్రత ఇలా అన్ని అంశాలపైన అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. సమాజం లో గుడ్, బ్యాడ్ టచ్ లు డ్రగ్స్ బారిన, చెడు వ్యసనాల బారిన పడి ఎలా జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి అనర్థాలు ఎదురైతే సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ నోట్ చేసుకోవాలని తెలిపారు. ఎవరు ఎన్ని చెప్పిన మీ జీవితాన్ని నిర్మించుకుని చదవాల్సింది.., ఎదగాల్సింది... మీరే అంటూ ఎల్లపుడు పాజిటివ్ ఎనర్జీ రావాలంటే యోగ, ద్యానం లాంటివి మంచి ప్రవర్తన, అలవాట్లతో ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిడిపిఓ రాము, ఏంఈఓ, తహసీల్దార్, ఏంపిడిఓ, మెడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, స్నేహ సంఘాలు ప్రతినిధులు, స్థానిక కిషోర బాలికల తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: డీఆర్‌డీఓ గీత

ఇల్లంతకుంట ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట, మండలంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మచ్చ గీత సూచించారు. మంగళవారం కందికట్కూర్, వంతడుపుల, ముస్కాన్‌పేట కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు.కేంద్రాల వద్ద రైతులకు కనీస వసతులు కల్పించాలని, రైతుల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి సకాలంలో డబ్బులు జమయ్యేలా చూడాలని ఆదేశించారు.అనంతరం మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏలు, వివో అధ్యక్షురాలితో సమీక్ష నిర్వహించారు. మహిళా సంఘాలు పొదుపులు పెంచుకోవడంతో పాటు ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళా సభ్యులు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్, చెప్పుల దుకాణం, లేడీస్ ఎంపోరియం వంటి ఎంటర్‌ప్రైజెస్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, కార్యదర్శి సరస్వతి, సీసీలు రామచంద్రారెడ్డి, వెంకటేశం, రామచంద్రం, విఠల్‌రెడ్డి, రాజేశ్వరి, వివోఏల కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో బేటి బచావో - బేటి పడావో




చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో మాదకద్రవ్యాల బాల్య వివాహాలు, బేటి బచావో -బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవద్దని వాటి వల్ల కలిగే నష్టాలను గురించి వివరించడం జరిగింది. బాలికలందరూ ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని అప్పుడే "భేటీ బచావో- బేటి పడావో "లక్ష్యం నెరవేరుతుందని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని బాల్య వివాహాలు చేసుకోవద్దని, సైబర్ నేరాలలో చిక్కుకోవద్దని కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి, ఐసిపిఎస్ రాము, ,సూపర్వైజర్ యాదమ్మ, ,ఏఎస్ఐ వెంకన్న, కానిస్టేబుళు అంగన్వాడీ టీచర్లు –, కేదారి ,జగదీశ్వరి, విజయనిర్మల ,సునీత, మునిషా బేగం, అస్మా బేగం మణెమ్మ, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మీడియా రంగంలో మధుసూదన్ సేవలు చిరస్మరణీయం

-మధుసూదన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన భాస్కర్ రావు, నల్లమోతు సిద్దార్థ



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 28:(తెలంగాణ ప్రభుత్వం):-

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మరియు మీడియా రంగంలో మారబోయిన మధుసూదన్ నిర్వర్తించిన సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన ఆకస్మిక మృతి తీరని లోటు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, ఆయన తనయుడు నల్లమోతు సిద్దార్థ పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం సీపీఆర్వో గా పని చేస్తున్న మధుసూదన్ హైదారాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని ఆయన స్వస్థలమైన నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో ఉంచారు. మంగళవారం మధుసూదన్ భౌతిక కాయాన్ని భాస్కర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జునా చారి, మాజిద్, శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, మధుసూదన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య




పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక)

మద్యం మత్తులో క్షణికావేశంలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన కాగితాల జహంగీర్(39) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ప్రతి రోజు మద్యం సేవించి ఇంటికి వస్తున్నాడు. తాగుడుకు బానిస మారడంతో చిన్నపాటి అప్పులు పెరిగి అవి ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెందుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి సమయంలో మద్యం సేవించి ఓ దావత్ లో భోజనం చేసి ఇంటికి వచ్చాడు. రాత్రి ఇంటి బయటే నిద్రించాడు. మంగళవారం ఉదయం పొలం వద్ద ఉన్న ఓ చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని అటుగా వెళ్లిన స్థానికులకు కనిపించాడు. స్థానికులు కుటుంబీకులు, పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి షాబేరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఘనంగా సాగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

-కళ్యాణాన్ని కనులారా తిలకించిన భక్తులు..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 28( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల కేంద్రంలోని ప్రాచీన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా, సోమవారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వామివారి ఎదుర్కోల్లు ఘనంగా జరగగా, కళ్యాణ మహోత్సవాన్ని అష్టదిక్పాలకులు దద్దరిల్లేలాగా, వేద పండితులు గూడా జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సతీష్ కుమార ఆచార్య, వేద బ్రాహ్మణుల సహకారంతో, భక్తుల సమన్వయంతో కల్యాణ మహోత్సవాన్ని గోత్రనామాలు చదువుతూ, సంకల్ప సిద్ధిచే, శ్రీలక్ష్మి సహిత అలివేలుమంగ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం పండుగలాగా జరిపారు. గ్రామస్తులు కళ్యాణ మహోత్సవాన్ని తొలగించేందుకు, స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, పువ్వులను, మంగళ హారతులతో బారులు తీరారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ లత శ్రీనివాస్, భక్తులు, గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## శంకర్ గౌడ్ ఆశయాలని కొనసాగిస్తాం

-టీజే ఎం యు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి హనుమంత్ ముదిరాజ్

నర్సంపేట ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలనీ ఆత్మబలిదానం చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబం ని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. అనంతరం డిపో వద్ద శంకర్ గౌడ్ కి నివాళులు అర్పించడం జరిగింది. ప్రభుత్వం ఆర్టీసీలో విలీన ప్రక్రియ తొందరగా పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట డిపో యూనియన్ నాయకులు ప్రవీణ్, మాధవ్, వేణు రాంబాబు, ప్రవీణ్, పాషా, శ్రీకాంత్ మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని ధరణికి 50వేల ఆర్థిక సహాయం

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 28:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డుకు చెందిన యాదగిరి జ్యోతి దంపతుల కూతురు ధరణి ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినందుకు రాష్ట్ర రోడ్డు రవాణా మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం, డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ అడోత్ అశోక్ విద్యార్థినిని ఘనంగా సన్మానం చేసి ఆమె చదువుల కొరకు తక్షణ సాయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదిగా ధరణికి 50వేల రూపాయలను అందజేయడం జరిగింది. మరియు భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం పూర్తి ఖర్చు భరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అంబటి వెంకట కృష్ణ, నాగు నాయక్, కొట్ట ఆంజనేయులు, కోల శీను, పల్లె భాస్కర్, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొనడం జరిగింది.

# సాంకేతిక పరిజ్ఞానంతో ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు

నర్సంపేట/దుగ్గొండి/ ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక





ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా దుగ్గొండి మండలంలోని మహమ్మదపురం గ్రామం లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అనుబంధంతో రైతులకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటిగా శాస్త్రవేత్తలు రైతులకి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యం కాపాడడం, పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందడం, సాగు నీటిని ఆదా చేయడం, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించి అధికాదాయాన్ని ఆర్జించడం, సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించడం వంటి అంశాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసరెడ్డి , సర్పంచ్, దుగ్గొండి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం గ్రామ రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం వారు రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అవలంబిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలని తెలియజేశారు. డా. ఓం ప్రకాష్ , శాస్త్రవేత్త, వానకాలానికి అనువైన వరి రకాలైన కూనారం 1638, వరంగల్ సిద్ధి, రాజేంద్రనగర్ నుంచి విడుదలైన ఆర్ఎన్ఆర్ 15048 రకాల గురించి తెలియజేశారు. మొక్కజొన్న లో ఎండు తెగులు తట్టుకొని రకాలు తెలియజేశారు. అలాగే నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరిస్తూ అధిక రసానిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సేంద్రియ ఎరువుల వాడకం వలన పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి నేలలో కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు వరికి ముందు పచ్చి రొట్ట ఎరువులు సాగు చేసి భూమిలో కలియదున్నడం వల్ల పంటలో వేసే యూరియా శాతాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు, భూసార పరీక్షల ఆవశ్యకత భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయడం యొక్క ప్రాముఖ్యత ను రైతులకు వివరించారు. డా. బి.వి రాజ్ కుమార్ శాస్త్రవేత్త కూరగాయలలో తెగుళ్లు అలాగే చీడపీడల సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి తెలియజేశారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సమాచార సాధనాలైన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూట్యూబ్ ఛానల్, వ్యవసాయ మాసపత్రిక కిసాన్ సారథి ద్వారా రైతులకు అందిస్తున్న సమాచార సేవలను గురించి రైతులకి వివరించారు. శ్యామ్, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా రూపొందించ బడినటు వంటి కొత్త రకాలను సాగు చేయాలని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్న సాంకేతిక విషయాలను అవలంబిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్, దుగ్గొండి డా.బి.వి. రాజ్ కుమార్ శాస్త్రవేత్త డా. ఓం ప్రకాష్ శాస్త్రవేత్త, జి.శ్యామ్, మండల వ్యవసాయ అధికారి, దుగ్గొండి ఏఈఓ రాజేష్, విద్యార్థులు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సప్త శిరస్సు నాగదేవత ఆలయ వార్షికోత్సవం





-డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో వేడుకలు, అన్నదానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28,(తెలంగాణ పత్రిక )

మంచిర్యాల పట్టణంలోని గాంధీనగర్ ఎస్ డబ్ల్యూ సి గోదాం సమీపంలో గల శ్రీ సప్త శిరస్సు నాగదేవత ఆలయం 19 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, ఆలయ అర్చకులు ఎడ్ల బాలయ్య ఆధ్వర్యంలో వేడుకలు అంబరన్నంటాయి. ఉదయం 8 గం లకు గణపతి పూజ, పుణ్యాహవచనము, మండప స్థాపన, 10 గం లకు గణపతి హోమం, రుద్ర హోమం, చండి హోమం, 11 గం లకు బాలి హరన్న, 12గంలకు పూర్ణహుతి, మంగళ హారతి కార్యక్రమాలను వేద పండితులు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ వేడుకలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సప్త శిరస్సు నాగమ్మ దేవత కోరిన కోరికలను నెరవేరుస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వసం అని అన్నారు. ప్రతి పౌర్ణమి రోజున ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు మేయర్ ధర్ని మేయర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బాలయ్య మేయర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మేయర్ మధుకర్ మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవం రోజునే మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ ల వివాహ మహోత్సవం కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కాగా సాయంత్రం ఆలయం నుండి ఓవర్ బ్రిడ్జి, బెల్లంపల్లి చౌరస్తా, పోలిస్టేషన్ రోడ్ మీదుగా పురవిధుల్లో శోభ యాత్ర చేపట్టారు.. ఈ కార్యక్రమం కార్పొరేటర్ లు ఖాళీద్, 22 వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల రోజా భక్తులు పాల్గొన్నారు.

# కనిపించే కల్పవృక్షమే ఆయిల్ ఫామ్






-మూడేళ్ల కృషితో 30 ఏళ్ల భరోసా ఈ ఆయిల్ ఫామ్ సాగు

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన వెల్దుర్తి లోని మోహన్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో మంగళవారం రోజున లీవ్ ఫామ్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లీవ్ ఫామ్ రిసోర్స్ డైరెక్టర్ రంగరాజన్, ఇండోనేషియా కు చెందిన ఆయిల్ ఫామ్ రిసోర్స్ పర్సన్ శ్రీ విజయం, ఫ్రాన్స్ దేశానికి చెందిన యువ శాస్త్రవేత్త అంబర్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ, అన్ని రకాల వాతావరణంలో ఈ ఆయిల్ ఫామ్ మొక్కలు ఎదుగుతాయని ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని నాటిన మూడు సంవత్సరాల్లోనే మొక్కకు గెలలు రావడం ప్రారంభమవుతుందని ఈ ఆయిల్ ఫామ్ తోటలో అంతర్పంటగా కోకో, వక్క, జాజికాయ మిరియాలు లాంటి అంతర్ పంటలు వేసుకోవచ్చని మూడు సంవత్సరాలు దాటిన తర్వాత ఎకరానికి సుమారు రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు ఆదాయం రైతులకు వస్తుందని ముఖ్యంగా రైతులందరూ ప్రస్తుత కాలంలో వరి తప్ప మరి ఏ ఇతర పంటలపై ఆసక్తి చూపుతలేరని ప్రతి రైతు ఆయిల్ ఫామ్ పై మగ్గుచూపాలని , పూర్తిగా సేంద్రీయ పద్ధతి ద్వారానే ఈ ఆయిల్ మొక్కల్ని పెంచాలని ఎకరానికి 6 నుండి 8000 ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు ప్రపంచంలోనే ఆయిల్ ఫామ్ సాగులో ఇండోనేషియా దేశం ముందంజలో ఉన్నదని రైతులందరూ సహకరిస్తే రెండు సంవత్సరాలలో ప్రపంచానికి పామాయిల్ సరఫరా చేసే దేశంగా భారతదేశ ఎదుగుతుందని ఆయన అన్నారు దీనికి ప్రతి రైతు ముందుకు వచ్చి పామాయిల్ తోటలని పెంచాలని లీవ్ ఫామ్ రిసోర్స్ డైరెక్టర్ రంగరాజన్ తెలిపారు.

# సంక్షేమపథకాల అమల్లో రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాను ఆదర్శంగా నిలపాలి






**-రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**కామారెడ్డి,ఏప్రిల్28,(తెలంగాణపత్రిక జిల్లా ప్రతినిధి)**

పథకాల అమలులో రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ఆదర్శంగా నిలపాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎండాకాలంలో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలు కూడా సమయానికి తీర్చాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అలాగే ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు పెద్దగా ఉపశమనం లభిస్తుందని తెలిపారుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కిశోర బాలికలకు అవగాహన







**-ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) రామయంపేట్ ప్రాజెక్టు సూపర్వైజర్ సంధ్య మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్వైజర్ సంధ్య మాట్లాడుతూ యుక్త వయసులో వచ్చే సమస్యలు చిన్న వయసులో తీసుకున్న తప్పు నిర్ణయం 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏందే ఐసిపిఎస్ అశోక్ మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల జరిగే అనార్థాలు యుక్త వయసులో ఉన్న బాలికలు వివిధ ప్రభావం వలన తమ జీవితాలను మంచి భవిష్యత్తును కోల్పోవడం జరుగుతుందని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ సరైన పోషకాహారం నాణ్యమైన విద్య పొందాలని వారి హక్కులను కాపాడుకోవాలని తెలియజేశారు. యుక్త వయసులో తొందరపాటు నిర్ణయాలు సోషల్ మీడియా ప్రభావం సహచర్ల ఒత్తిడి కుటుంబంతో సంభాషణ లేకపోవడం వంటి కారణాలు దుష్ప్రభావాలకు గురవుతారన్నారు. చదువు ఆగిపోవడం ఆరోగ్య సమస్యలు మానసిక ఒత్తిడి భయం కుటుంబ సమస్యలు భవిష్యత్తు ప్రమాదంలో పడిపోవడం వంటి కారణాలకు గురవుతారని తెలిపారు. మీ భవిష్యత్తు మీ చేతిలోని ఉండడానికి నమ్మిన పెద్దలతో మాట్లాడాలి కౌన్సిలింగ్ తీసుకోవాలి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు అని తెలిపారు. యుక్త వయసులో ఉన్న బాలికలు నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకొని నాణ్యమైన విద్యను పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అప్పుడే మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మీకు చదువు చెప్పిన గురువులు సంతోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజు,సూపర్డెంట్ శిరీష, ఏపీఎం సుభాష్ గౌడ్, సుల్తానా, రూప, గీత, గంగాధర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులతో సమీక్ష






**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక**

జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగం అవాస్తవం

**-కార్యదర్శి అనంత కుమార్**

**తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఏప్రిల్28**



మంగళవారం నవతెలంగాణలో వచ్చిన ఖజానాకు కన్నం అనే వార్త ప్రచరించడం అయ్యింది. దీని పై దమ్మపేట ఎం.పి.డి.ఓ గారి ఆదేశానుసారం రికార్డులు మొత్తం పరిశీలించగా మరియు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి కళ్ళెం సంజీవరెడ్డిని ఫోన్లో సంప్రదించగా ఈ కింది విషయాలు తెలియజేయడం జరుగుతున్నది. మల్టీపర్పస్ వర్కర్లు ఇద్దరు పి. పుల్లమ్మ, పి. మల్లీశ్వరి వారి యొక్క బ్యాంక్ అకౌంట్ లలో ఈ కేవైసీ అప్డేట్ కానందున 2025 జూలై, ఆగస్టు నెలలో వారికి రావలసిన వేతనాలు కే. రాజా మరియు జే. వెంకటేశ్వరరావు అను వారి పేరుల మీద చెక్ కొట్టించి ఎం.పి.డబ్ల్యు ఇద్దరు వర్కర్లుకు ఇవ్వటం జరిగింది. ఇట్టి విషయమై ఇద్దరు ఎం.పి.డబ్ల్యు వర్కర్లును మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి పిలిపించుకొని వివరణ అడగగా వారు కూడా మాకు జీతాలు అందాయి అని నాకు వ్రాతపూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. రెండు నెలలు మాత్రమే వారికి అకౌంటు అప్డేట్ కానందున వేరే వారి పేరున చెక్ కొట్టి ఇవ్వటం జరిగినది, అంతకుమించి ఎక్కువ నెలలు ఇవ్వటం జరగలేదు అని ధృవీకరిస్తున్నాము. అంతేకాక పంచాయతీలో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని ప్రతీ పని ఎకౌంటబిలిటీ మరియు పారదర్శకంగా జరుగుతుంది. ఎటువంటి అవినీతికి తావు లేకుండా పనులు నిర్వహించడం జరుగుతున్నది అని దమ్మపేట పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

# మల్లారెడ్డిపల్లిలో వైభవంగా

## ప్రతిష్టాపన విగ్రహ మహోత్సవ పూజలు

**-పుస్తె మెట్టలు అందజేసిన జమ్మికుంట ఆదర్శ హాస్పిటల్ వైద్యులు..**

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఆవుల తిరుపతి..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 28 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం రోజున ప్రతిష్టాపన విగ్రహాలకు జలాభిషేకాలు, 108 కళాశాలతో అభిషేకాలు, నవధాన్య అభిషేకాలు, మూల అభిషేకాలు, పంచమృత అభిషేకాలు, గ్రామం గోత్రనామాలు, సంకల్ప సిద్దితో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణతో, పూజాది కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల సన్నిధానంలో, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో అభిషేక పూజలో పాల్గొన్నారు. బుధవారం రోజున ప్రతిష్టాపన విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరగనుందని, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉత్సవంలో పాల్గొననున్నారని, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రతిష్టాపన మహోత్సవ పూజలలో వీణవంక ఎస్సై ముఖ్య హాజరై, ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎస్సై తిరుపతికి శాలువా కప్పి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. జమ్మికుంట ఆదర్శ హాస్పిటల్ వైద్యులు గతంలో గుడి నిర్మాణానికి ఐదు లక్షల విరాళం అందజేయగా, మంగళవారం సీతారామ ఆంజనేయ దేవాలయానికి మూడు లక్షల విలువ చేసే, బంగారు,వెండి ఆభరణాలైన పుస్తె మెట్టలను అందజేశారు. మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గ్రామస్తులు ఆదర్శ హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్తగూడలో ఇంధన కష్టాలు

**-పోలీస్ బందోబస్తు మధ్య పెట్రోల్ విక్రయాలు**



**కొత్తగూడ మండల ప్రతినిధిఏప్రిల్ 28.(తెలంగాణపత్రిక)**

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద, ఇంధనం కోసం వాహనదారులు రెండు రోజులుగా ఎదురు చూస్తున్నారు. మంగళవారం రోజున పెట్రోలు, డీజిల్ ట్యాంకర్ రావడంతో, బంకు వద్ద బారులుతీరిన వాహనదానదరుల రద్దీ పెరగడంతో, ఎస్ఐ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు మధ్య అమ్మకాలు సాగుతున్నాయి. టూ వీలర్ లకు రూ. 200 పెట్రోల్, డీజిల్ వాహనాలకు 25 లీటర్ల చొప్పున మాత్రమే సరఫరా చేస్తున్నారు. గ్రామాల కు వెళ్లడానికి ద్విచక్ర వాహనాలే ఆధారమైన ప్రజలు ఇంధనం కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. ఇంధన నిల్వలు అందుబాటు లో ఉన్నాయని, వాహనదారులు ఎవరూ అధైర్యపడొద్దని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా పిండేరు భానుప్రియ నియామకం

తెలంగాణ పత్రిక. జగిత్యాల 28



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మన ప్రియతమ నాయకులు నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీధరంపురి అరవింద్ అన్న గారికి,మన పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దలు రాచకొండ యాదగిరి అన్న అలాగే జిల్లా కమిటీ మెంబర్స్ అందరికీ, అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి అలాగే పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ అన్న కమిటీ మెంబర్స్ అందరికీ,అలాగే మహిళా మోర్చా టీం అందరికీనా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నన్ను విశ్వసించి, నాకు ఈ బాధ్యతను అప్పగించడం నా జీవితంలో ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను। ఇది నాకు కేవలం ఒక పదవి మాత్రమే కాదు, ఒక బాధ్యత... ఒక సేవ చేసే అవకాశం। పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నేను నిబద్ధతతో పనిచేస్తాను। మహిళా సాధికారత కోసం, సమాజ అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తాను మన నాయకుల ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజలలోకి తీసుకెళ్లడం నా ప్రధాన లక్ష్యం। ప్రతి మహిళకు ధైర్యం, అవకాశాలు కల్పించే దిశగా నేను ముందుకు సాగుతాను నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి నాయకుడికి మరోసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ. మీ అందరి ఆశీస్సులు, మార్గదర్శకత్వం నాకు ఎప్పటికీ కావాలి।జై హింద్... జై బీజేపీ!

## అదనపు ప్రయాణికులను తరలించే ఆటోలపై కఠిన చర్యలు



కామారెడ్డి, ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటో-రిక్షాలపై రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు.ఈ క్రమంలో, జిల్లా రవాణా శాఖ అధికారులు ఇర్షాద్ అలీ మధుకర్ (సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు) పర్యవేక్షణలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో, అదనపు ప్రయాణికులతో నడుస్తున్న పలు ఆటో-రిక్షాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయంపై స్పందిస్తూ, ఆటో-రిక్షా నిర్వాహకులు తప్పనిసరిగా అన్ని చట్టపరమైన పత్రాలను కలిగి ఉండాలని, అలాగే నిర్దేశిత పరిమితికి మించి ప్రయాణికులను తరలించకూడదని అధికారులు నొక్కి చెప్పారు. అంతేకాకుండా, రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని వారు హెచ్చరించారు. ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలుసుకోవాలి

-ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక

ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకొని చట్టపరమైన రక్షణ పొందాలని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు గారు అన్నారు.మంగళవారం గంభీరావుపేట మండలంలోని సముద్ర లింగాపూర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, DLSA. పి.లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా న్యాయ సేవా సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించడం ద్వారా వారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా, "లోక్ అదాలత్" ద్వారా తక్కువ సమయంలో వివాదాలను పరిష్కరించుకునే అవకాశాల గురించి కూడా ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ఈ శిబిరంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు కుంట శ్రీనివాస్, రాజ్ కుమార్, తవుటు మధుసూదన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది

-రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కామారెడ్డి ,ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో విద్యార్థులు దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ గారు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు మరియు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు మరియు దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో



వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈరోజు అందజేసిన ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ, దివ్యాంగుల అభివృద్ధి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , జిల్లా కలెక్టర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర పై అవగాహన

కామారెడ్డి, ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం , కామారెడ్డి జిల్లాదోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం "గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టీ. యాదగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. గ్రామాల్లో వసతుల కొరత వల్ల జరుగుతున్న వలసలను నివారించేందుకు సర్పంచులు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్ఐఆర్‌డీపీర్ శాస్త్రవేత్త డా. ఎం.వి. రవిబాబు మాట్లాడుతూ సర్పంచులకు డిజిటల్ టెక్నాలజీపై అవగాహన అవసరమని



తెలిపారు. రైతుల అభివృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. లైవ్ ఎన్‌జీవో వ్యవస్థాపకులు బాలప్రసాద్ గ్రామాభివృద్ధిని యువత, విద్య, రైతులు, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై కేంద్రీకరించాలని సూచించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సి.హెచ్. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని నిష్పక్షపాతంగా అమలు చేయడం సర్పంచుల బాధ్యత అని తెలిపారు. పార్టీలు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. డాక్టర్ జి శ్రీనివాస్ సర్పంచులు



వనరులను ఏ విధంగా వినియోగించుకోవాలో, అకౌంటింగ్ విధానాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు ఏ విధంగా చేకూర్చాలో వివరించారు దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య ఈ తరహా అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, దోమకొండ ట్రస్ట్ చైర్మన్ బాబ్జి , శ్రీకాంత్ గౌడ్, కిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ గంగా కిషన్, రాజేష్, డాక్టర్ రామలింగం, డాక్టర్ ప్రవీణ్, రాజకీయ శాస్త్ర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

-అంబేద్కర్ చూపించిన బాటలోనే యువత నడవాలి

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 28.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కమిటీ అధ్యక్షులు గంగారాం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచశీల జెండాను అధ్యక్షులు ఆవిష్కరించారు. గ్రామంలోని డీజే ఆటపాటలతో వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ పాటలతో యువకులు మహిళలు నృత్యాలను చేస్తూ గ్రామస్తులకు ఆనందింపజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పప్పుల గంగారాం అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి పూలమాల వేసి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా మణులు గ్రామ పెద్దలు యువకులు పంచశీల గీతాన్ని ప్రార్థన చేశారు. అంబేద్కర్ పాటలతో మహిళలు



యువకులు నృత్యాలను చేస్తూ గ్రామస్తులకు ఆనంది ంపజేశారు .తదుననంతరం అంబేద్కర్ భవనం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పప్పుల చిన్న గంగారం అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గంగారం ఉపాధ్యక్షులు పోచయ్య వినోద్ కుమార్ సాయిబాబు రాము ఉపసర్పంచ్ కమలాబాయి వార్డు మెంబర్లు చంద్రకళ లక్ష్మీ వజంతా సతీష్ పులిచర్ల అప్పిరెడ్డి గ్రామ పెద్దలు పుప్పల పెద్ద సైదయ్య ఈనాడు సాయిలు గ్రామ నాయకులు కృష్ణారెడ్డి అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షులు పుప్పల దత్తాత్రి సైదయ్య రేని సాయిలు



మహిళా మణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఆయిల్ కొరతపై సిఐటియు నిరసన

-ఆటోను తాళ్లతో లాగుతూ వినూత్న ఆందోళన

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 28

దమ్మపేట:- పెట్రోల్ డీజిల్ గ్యాస్ ను నివారించాలని, ఆయిల్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ, పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంగళవారం ఆటోను తాళ్లతో లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసరంగా మారిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ మాత్రం అందుబాటులో లేదని ప్రస్తుతం పెళ్లిళ్ల వ్యవసాయ సీజన్ ముమ్మరంగా ఉన్న టైంలో ఆయిల్ కొరతను సృష్టించి రేట్లు పెంచేందుకే ఆయిల్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అవకాశమిస్తుందని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమెరికాకు ట్రంప్ కు లొంగిపోయి రష్యా ఇతర దేశాల నుండి సౌకగా ఆయిల్ కొనుగోలుకు అవకాశాలున్న ట్రంప్ ఆదేశాలకు లొంగి దేశ ప్రయోజనాలను పణంగా




పెట్టారని అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత భారీగా పెంచేందుకు కేంద్ర ప్రయత్నిస్తుందని అన్నారు. తక్షణమే బ్లాక్ మార్కెట్ ను అరికట్టి రవాణా వాహనాలతో పాటు రైతులకు ప్రజలకు అవసరమైన గ్యాస్ పెట్రోల్ డీజిల్ సక్రమంగా అందించాలని, ఆయిల్ కొరతను తీర్చకపోతే ప్రజాగ్రహాన్ని పాలకులు గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , కౌలూరి రామకృష్ణ యుగంధర్ ప్రసాద్ ఆదినారాయణ యశోద నాగు ఆటో హమాలీ ఇతర కార్మికులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖ అధికారులతో ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం







**-వ్యవసాయ అధికారులు, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేయాలి**

**-ఎవరైనా పట్టుబడితే కేసులు నమోదు చేయాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు. రానున్న ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నకిలీ విత్తనాల నియంత్రణ, సన్న వడ్ల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యానవన, సహకార, పోలీస్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రూపొందించిన సన్న వడ్ల రకాలు, ఆయిల్ పామ్ సాగు పూర్తి వివరాలతో రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడా ఏ విధమైన నకిలీ విత్తనాలు విక్రయాలు, కంపెనీ వివరాలు లేకుండా విడిగా విత్తనాల అమ్మకాలు చేయకుండా వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా దాడులు చేయాలని, ఏమైనా విక్రయాలు ఉంటే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నేరుగా వచ్చి విత్తనాలు విక్రయించే వారి వద్ద రైతులు తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఫార్మర్స్ రిజిస్ట్రీ ఇప్పటిదాకా 73 శాతం పూర్తి చేశారని వెల్లడించారు. వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు, రైతులను నేరుగా కలిసి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో సన్న వడ్లు సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ లు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రూ. 500 బోనస్ కూడా ఇస్తుందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు సన్నవడ్లు సాగు చేసేలా.. యాజమాన్య పద్ధతులు తెలిపి ప్రోత్సహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, పంట సాగుకు రైతులు ముందుకు వచ్చేలా వివరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖ అధికారులకు 500 ఎకరాలు, మండల వ్యవసాయ అధికారులకు 50, ఏఈఓ లకు 30, ప్రతి పీఏసీఎస్ బాధ్యులు 120 ఎకరాల చొప్పున ఆయిల్ పామ్ సాగుకు రైతులు డీడీలు చెల్లించేలా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే చెల్లించిన వారికి డ్రిప్ ఇరిగేషన్, మొక్కలు అందజేసి నాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా గంగమ్మకు బోనాలు



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక) :

యూసుఫ్ పేట గ్రామంలో మంగళవారం గంగమ్మ తల్లి దేవాలయం భక్తులతో జనసంద్రమైంది. గ్రామసర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు ఆలయాన్ని సందర్శించి గ్రామ పురోహితుడు రమేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంలో యూసుఫ్ పేట ఎప్పుడు ముందు ఉంటుందని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గంగమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని అయన అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సాయంత్రం మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకొని, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. తల్లిని దర్శించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పులతో వీధులన్ని కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్దలు సభ్యులు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

# నేరాల నియంత్రణలో పెట్రోకార్,బ్లూ కోల్ట్ వాహనాల పాత్ర కీలకం

**-పోలీస్ వాహనాల కోసం నూతనంగా నిర్మించిన షెడ్ ప్రారంభం**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ వాహనాల పార్కింగ్ సంరక్షణ కోసం నూతనంగా నిర్మించిన షెడ్‌ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ప్రారంభించారు ,అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కు కేటాయించిన పెట్రోకార్ వాహనాలను తనిఖీ చేసి వాహనాల నిర్వహణపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతు జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నేర సమాచారం అందిన వెంటనే పోలీస్ బృందాలు బ్లూ కోల్ట్ పెట్రోకారు ద్వారా చేరుకొని క్షేత్ర స్థాయిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పిస్తున్నాయన్నారు. ప్రజలకు తలెత్తుతున్న సమస్యలకు తక్షణమే స్పందించి సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర పోలీస్ శాక నుండి కేటాయించబడిన పెట్రోకార్ ,బ్లూ కోల్ట్ వాహనాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక జాగ్రతలు తీసుకోవాలన్నారు



వాహనల డ్రైవర్లు వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్ లో ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఘటన స్థలానికి సకాలంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అధికరులతో ఎస్పీ కలసి వాహనాల షెడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి శ్రీనివాసులు, సి.ఐ లు ఆర్.ఐ లు వాహనాల డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీళ్ళు అడిగి ఇంట్లోకి వచ్చి దొంగతనం



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 28

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మందలపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 11.00 గంటలకు దొంగతనం జరగగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో మందలపల్లికి చెందిన నూతక్కి రాజశేఖర్ పిర్యాదు మేరకు నలుగురు మహిళలు, ఒక పురుషుడు పిల్లలతో కలిసి ఇంటికి వచ్చి రాజశేఖర్ భార్య రమ్యను నీళ్ళు తీసుకురమ్మని అడిగారు. ఆ తర్వాత ఆమె కుర్చీపై రూ.2000/- ఉంచి, అతని మేనత్త పద్మావతి తో కలిసి ఇంట్లోకి వెళ్ళారు. అదే సమయంలో 1) పోలమ్మ 2) సత్తెమ్మ 3) వెన్నెల 4) అలివేలు 5) పవన్ అనుమానితులు కుర్చీ పై ఉన్న రూ.2000/- దొంగిలించారు. తదనంతరం ఫిర్యాదుదారుడు అనుమానితుల తో కలిసి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు దాఖలు చేయగా క్రైమ్ నెం: 100/2026, సెక్షన్ 303(2) బి.ఎన్.ఎస్ క్రింద పోలీసులు అనుమానితులు పై కేసు నమోదు చేశారు.

# బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి

**-అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 ఏప్రిల్

ప్రజాపాలనబి 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో 'బాల్యవివాహం బతుకు ఆగం'అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు..



బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు..బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28, తెలంగాణ పత్రిక




జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా.. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డిలో పెట్రోల్ డీజిల్ దొరకక వాహనదారుల అవస్థలు

కామారెడ్డి , ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని వాహనదారులకు తీరని కష్టం వచ్చి పడింది. వరికోతల సమయంలో అన్నదాతలు ఆగం అవుతున్నారు. కామారెడ్డి పట్టణంలో రెండోరోజు పెట్రోల్, డీజిల్ కష్టాలు ప్రజలను వెంటాడుతున్నాయి. రాష్ట్రంలో కొరత లేకున్నా డీడీలు చెల్లించని కారణంగా పెట్రోల్, డీజిల్ కొరత ఉందని ప్రచారం సాగుతోంది. నిన్న మధ్యాహ్నం తర్వాత మూతపడిన పెట్రోల్ బంకులు ఇప్పటికీ తెరుచుకోలేదు. దాంతో పెట్రోల్, డీజిల్ కొరత నిజంగానే ఉండదేమోనన్న భయంతో ప్రజలు వాటర్ బాటిల్స్, డీజిల్ క్యాన్లతో అందుబాటులో ఉన్న బంకుల వద్ద భారీగా క్యూ కట్టారు. ప్రస్తుతం వరికోతలు కొనసాగుతున్నాయి. వరికోత మిషన్లకు డీజిల్ కచ్చితంగా అవసరం కావడంతో క్యాన్లతో క్యూలో నిలబడ్డారు. ద్విచక్ర వాహనదారులు, కార్లలో మోతాదుకు మించి పెట్రోల్ పోయించుకుంటున్నారు. వాహనాలలో మాత్రమే కాకుండా ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్ తెచ్చుకుని వాటిలో పెట్రోల్ తీసుకుని వెళ్తున్నారు.

కొనసాగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కామారెడ్డి పట్టణంలో దాదాపు 14 పెట్రోల్ బంకులు ఉన్నాయి. నిజాంసాగర్ రహదారిలో ఉన్న నాలుగు పెట్రోల్ బంకులు, నిజాంసాగర్ చౌరస్తా నుంచి



హైదరాబాద్ వెళ్లే దారిలో నాలుగు పెట్రోల్ బంకులు మూసివేశారు. నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న ఒకే బంకులో పెట్రోల్, డీజిల్ ఉండడంతో ఆ బ్యాంకులో ప్రజలు పెద్దఎత్తున క్యూ కట్టారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు పెట్రోల్ బంకులు అందుబాటులో లేవు దానితో పెట్రోల్ లభించగా వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. డిగ్రీ కాలేజ్ రోడ్లో హైదరాబాద్ రోడ్ లో ఉన్న పెట్రోల్ బంకులలో పెట్రోల్ స్టాక్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# దోమకొండ కు చెందిన హనుమాన్ శ్రీనివాస్ కు స్కూటీ పంపిణీ

కామారెడ్డి, ఏప్రిల్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దివ్యాంగులకు స్కూటీలు మంగళవారం పంపిణీ చేశారు అందులో దోమకొండకు చెందిన హనుమాన్ శ్రీనివాస్ కు స్కూటీ పంపిణీ చేశారు. ప్రభుత్వం తనను వికలాంగుడే గుర్తించి స్కూటీని అందజేసినందుకు కలెక్టర్ మంత్రికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీ చాంబర్స్‌లో వీరారెడ్డి కి ఘనంగా సన్మానం

**-తెలంగాణ రచయితలు, కవుల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా**



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ ఏప్రిల్ 28

అసెంబ్లీ చాంబర్స్‌లో వీరారెడ్డి ఘన సన్మానం నిర్వహించడంతో పాటు తెలంగాణకు చెందిన రచయితలు, కవులు రచించిన కొత్త నవలలు మరియు కవితా సంపుటాల ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. సాహిత్య వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు, రచయితలు, కవులు పాల్గొని తమ రచనల ప్రత్యేకతలను వివరించారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పుస్తకాలు పాఠకుల్లో మంచి ఆదరణ పొందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరారెడ్డి సేవలను కొనియాడుతూ పాల్గొన్నవారు ఆయనను ఘనంగా సన్మానించారు. సాహిత్య రంగానికి ఆయన అందిస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయమని, కొత్త రచయితలను ప్రోత్సహించడంలో ఆయన పాత్ర కీలకమని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో విడుదలైన నవలలు, కవితా సంపుటాలు సమాజంలోని వివిధ అంశాలను ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. సాహిత్యం సమాజ మార్పుకు దోహదపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలు సృజనాత్మకతకు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాహిత్యానికి విశిష్ట స్థానం ఉందని, కొత్త రచయితలు ముందుకు రావాలని, తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని సాహిత్య కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సాహిత్యాభిమానులు, యువ రచయితలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం సాహిత్య స్ఫూర్తిని పెంపొందిస్తూ విజయవంతంగా ముగిసింది.

## బుద్ధవనం సందర్శించిన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు

ఏప్రిల్ 28 నాగార్జునసాగర్ టౌన్ తెలంగాణ పత్రిక



గౌతమ బుద్ధుని జీవితం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇన్మేషన్ కమిషనర్ పి. వి. శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన నాగార్జునసాగర్ లోని బుద్ధవనని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్లు పి వి. శ్రీనివాసరావు, మొహసిన పర్వీన్, దేశాల భూపాల్, బి. అయోధ్య రెడ్డిలు మంగళ వారం సందర్శించారు. సోమవారం రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ పైన సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. సోమవారం రాత్రి నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి మిర్యాలగూడ ఇంచార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం టూరిజం లాంచిలో నాగార్జున సాగర్ జలాశయంలో కాసేపు విహరించిన అనంతరం బుద్ధవనం సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు. అనంతరం వీరు బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించారు. మహా స్తూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాలను వీక్షించారు. మహా స్థూపంలోని ధ్యాన మందిరంలో బుద్దవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసనం, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించి బుద్దవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను వివరించారు. వీరితోపాటు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ల కార్యదర్శులు కే. ప్రమీల,డీకే వరలక్ష్మి, జే. రాములు ,పెద్దవూర తాసిల్దార్ బానోతు కాసిం, ఫ్రొటో కాల్ ఆఫీసర్ దండు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై ముత్తయ్య తదితరులు ఉన్నారు.

## జిల్ల లైన్స్ క్లబ్ వాయిస్ గవర్నర్ 2గా ఎన్నికైన

**-గుడిపూరి వెంకటేశ్వర రావు కు ఆర్థిక శుభాకాంక్షలు**

**-తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్**

ఏప్రిల్ 28,సూర్యాపేట (తెలంగాణ పత్రిక)



సూర్యాపేట పట్టణ కేంద్రం నందు విద్యానగర్ లో గుడిపూరి వెంకటేశ్వర రావు తన నివాసంలో ఇటీవల కాలంలో లైన్స్ క్లబ్ 320ఇ జిల్లా వాయిస్ గవర్నర్ 2 గా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట మూడు జిల్లాలకు గాను ఎన్నిక సందర్భంగా పూల మాల శాలువాతో సత్కారించి వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి భౌవిషత్ లో ఇంకా ఎన్నో పదవులు పొందాలని ఆకాంక్ష తెలిపిన తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మరియు చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ దేవిడ్ రాజు, గుగులోత్ బాలాజీ నాయక్, ధరవత్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డు ప్రజలారా మేల్కొనండి మన మౌనమే వారికి ఆయుధం!





**-పిల్లలపై వృద్ధులపై పిచ్చికుక్కల దాడి........**

**-నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు.........**

**-అంటి ముట్టనట్టుగా వార్డు ప్రతినిధులు .........**

**-బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్**

నర్సంపేట ఏప్రిల్ 28 తెలంగాణ పత్రిక

మన కళ్ల ముందే మన పిల్లల మీద, వృద్ధుల మీద పిచ్చి కుక్కలు దాడి చేస్తుంటే.. ఇంకా ఎంత కాలం ఓపిక పడదాం? మనం కట్టే పన్నులతో జీతాలు తీసుకునే మున్సిపల్ సిబ్బంది,మన ఓట్లతో గెలిచిన వార్డు కౌన్సిలర్ ,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గుర్తుంచుకోండి అధికారులు సేవకులు మాత్రమే,మున్సిపల్ ఆఫీసులో కూర్చునే వారు మన యజమానులు కాదు, మన పన్నులతో జీతం తీసుకునే సేవకులు. వారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం మన హక్కు!కౌన్సిలర్ బాధ్యత ఎక్కడ? ఓట్ల కోసం చేతులు జోడించి వచ్చే నాయకులకు, మన ప్రాణాలు పోతుంటే కనబడటం లేదా? వార్డులో సమస్య తీర్చలేని నాయకుడు మనకు అవసరమా?జనం తిరగబడితేనే మార్పు,మనం వాట్సాప్ గ్రూపులకే పరిమితమైతే వారు అలాగే నిద్రపోతారు. అందరం కలిసి మున్సిపల్ ఆఫీసును ముట్టడిద్దాం.. అప్పుడే వారికి అసలైన భయం అంటే ఏంటో తెలుస్తుంది! మౌనంగా భరిస్తే అది మన చేతకానితనం అవుతుంది.. ప్రశ్నించి నిలదీస్తేనే మన వార్డుకు రక్షణ దొరుకుతుంది!పిచ్చి కుక్కల బెడద నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే.. అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాల్సిందే. రేపే మున్సిపల్ ఆఫీసు దగ్గర నిలదీద్దాం! రండి!జాగ్రత్త: ఈ రోజు పక్కింటి బిడ్డ.. రేపు మన ఇంటి బిడ్డ కావచ్చు!

## కొండెక్కిన కోడి గుడ్డు ధరలు - ఇబ్బందులకు గురవుతున్న సామాన్యులు

కామారెడ్డి , ఏప్రిల్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అటు చికెన్, ఇటు మటన్ తినలేని వారంతాకోడిగుడ్ల వైపు మొగ్గు చూపిస్తారు. అంటే మధ్య తరగతి, దిగువ తరగతి కుటుంబాలకు చెందిన వారంతా కోడిగుడ్లను తింటుంటారు. ఎందుకంటే కోడిగుడ్డు ధర తక్కువగా ఉండడమే కారణం. కానీ గత వారం రోజుల నుంచి కోడిగుడ్ల ధరలు కొండెక్కుతున్నాయి. పది రోజుల్లోనే ఒక్కో కోడిగుడ్డు ధర రూ. 3 మేర పెరిగింది. దీంతో సామాన్యుడి జేబుకు చిల్లు పడుతుంది. దాదాపు రెండు వారాల క్రితం ఒక్కో కోడిగుడ్డు ధర రూ. 4 ఉండగా, ఇప్పుడు రిటైల్ మార్కెట్‌లో ఒక్కో కోడిగుడ్డు ధర రూ. 7కు చేరింది. అయితే రిటైల్ దుకాణాల్లో కోడిగుడ్ల ధరలు ఒకే విధంగా ఉండగా, హోల్ సేల్ దుకాణాల్లో మాత్రం ఒక్కో కోడిగుడ్డు ధర రూ. 6.30 చొప్పున విక్రయిస్తున్నారు. కోడిగుడ్ల ధరల పెరుగుదలకు కారణంకేవలం భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలే కారణమని పౌల్ట్రీ నిర్వాహకులు చెబుతున్నారు. భారీ ఉష్ణోగ్రతల నేపథ్యంలో కోళ్లు కూడా మరణానికి గురవుతున్నాయని, ఈ క్రమంలోనే కోడిగుడ్ల ధరలు ఆకాశాన్నంటాయని పేర్కొన్నారు. కోళ్లు మరణిస్తుండడంతో ఉత్పత్తి కూడా తక్కువగా ఉందన్నారు. అయినా కూడా కోడిగుడ్లకు డిమాండ్ భారీగానే ఉంది. సరఫరా తక్కువగా ఉండడంతో నష్టాలను పూడ్చుకోవడానికి కోడిగుడ్ల ధరలను పెంచాల్సి వస్తుందని ఓ కోళ్లఫారం యజమాని తెలిపారు. ఈ వేసవిలో కోళ్ల మరణాల రేటు 30 శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. ఇక కిలో చికెన్ ధర రూ. 240 ఉండగా, లైవ్ కోడిని రూ. 170కి విక్రయిస్తున్నారు. జిల్లాల్లో పౌల్ట్రీ ఫారాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

## యూనియన్ సభ్యత్వంలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి

**-దేశంలోనే అతిపెద్ద యూనియన్ టి యు డబ్ల్యూ జే ఐజేయు**

**-టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు**

ఏప్రిల్ 28,సూర్యాపేట ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దేశంలోనే అతిపెద్ద యూనియన్ అయిన టియూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వం సేకరణలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్కే టవర్స్ చలసాని శ్రీనివాసరావు కార్యాలయం వద్ద టి యు డబ్ల్యూ జే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ సభ్యత్వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంఛనంగా సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ, వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్న అతిపెద్ద యూనియన్ టియుడబ్ల్యు జె ఐజెయు అని వివరించారు. టియుడబ్ల్యూ ఐజెయు యూనియన్ కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితం కాకుండా జర్నలిస్టుల పక్షం వహించి జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న అసలైన యూనియన్ అని అన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ గా యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి కొనసాగించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మన యూనియన్ కు ప్రాధాన్యత ఇస్తున్నారని, యూనియన్ నాయకుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాల విషయంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కూడ కలిసి మాట్లాడడం జరిగిందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో యూనియన్ ను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని ఆయన నాయకులకు సూచించారు. జిల్లా ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని చెప్పారు. ఈసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీయూడబ్ల్యూజే ఐజెయు కు చెందినవారు ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. అర్హతకలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూనే దరఖాస్తు చేసుకున్న వారికి అక్రిడిటేషన్లు లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సోమవారం గుండెపోటుతో మరణించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పబ్లిక్ రిలేషన్ అధికారి మారబోయిన మధుసూదన్ మృతిపట్ల విలేకరులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పెద్ద ఎత్తున జర్నలిస్టు పాల్గొని యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, సుంకర బోయిన వెంకటయ్య, తల్లాడ చందన్, వల్లపట్ల రవి, ఏబీఎన్ మల్లేష్, దేవరశెట్టి వేణుమాధవ్, గుడిపూడి రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, ఉయ్యాల నర్సయ్య, బిగ్ టీవీ రామకృష్ణ, రషీద్, తండు వెంకటేష్, కంచర్ల సురేందర్, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, సాక్షి వేణు, నాగరాజు, మర్రెడ్డి, జహీర్, అహ్మద్ పాషా, యోయో టివి శంకర్, రవి యాదవ్, మేడిగ శ్రీనివాస్, జనార్ధన్, సాయి, జనార్ధన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి-మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

**-పోలీసులు క్షతగాత్రులను హాస్పిటల్ తరలింపు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 28 (తెలంగాణ పత్రిక):





అతివేగంగా ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడ మృతి ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల పరిధి ఆరెగూడెం గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ వద్ద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వరాల ప్రకారం మండల పరిధి ధర్మారం గ్రామానికి చెందిన మర్కంటి శంకర్ 36 సంవత్సరాలు వెల్దుర్తికి వచ్చి పని ముగించుకొని తన స్వగ్రామం ధర్మారంకు వెళుతున్న క్రమంలో దామరంచ గ్రామానికి చెందిన అక్క ముళ్ళ వినేష్ చింతల రాజమణి పద్మ ముగ్గురు కలిసి ఒకే బైకుపై వెల్దుర్తి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న శంకర్ బైక్ ను ఢీకొట్టడంతో బైక్ నుండి ఎగిరి రోడ్డు మీద పడడంతో తలకు తీవ్ర గాయాలయి రక్త స్రావంతో కొట్టుమిడుతూ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అదుగులపల్లి గ్రామానికి చెందిన వీరేష్ తీవ్ర గాయాల పాలైన అతనిని అంబులెన్స్ ద్వారా హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన శంకర్ ను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై రాజు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య స్వప్న కొడుకు హర్షవర్ధన్ కూతురు హర్షిత ఉన్నట్లు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143